క్లుప్తంగా

నూతన కమిటీల ఎన్నిక

భువనగిరి : జిల్లాలోని పలు మున్సిపాలిటీలు, మండలాలకు చెందిన బీజేపీ నూతన కమిటీలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ గురువారం ప్రకటించారు. భువన గిరి పట్టణ కమిటీ అధ్యక్షుడి గా రత్నపురం బలరాం, చౌటుప్పల్ పట్టణ కమిటీ అధ్యక్షుడిగా కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, పోచంపల్లి పట్టణ కమిటీ అధ్యక్షుడిగా డబ్బికార్ సాహేష్, మండల కమిటీ అధ్యక్షుడిగా రాజు యాదవ్, సంస్థాన్ నారాయణపురం మండల అధ్యక్షుడిగా సుర్వి రాజు, అడ్డగూడూరు మండల అధ్యక్షుడిగా నానాబోతు సైదులు, వలిగొండ మండల అధ్యక్షుడిగా బోళ్ల సుదర్శన్, బీబీనగర్ మండల కమిటీ అధ్యక్షుడి గా ఇంజమూరి ప్రభాకర్‌లను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం



శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే, తదితరులు

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని ప్రాచీన శివాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవాలయ కమిటీ అధ్యక్షుడు పాలకూర్ల యాదయ్య ఆధ్వర్యంలో ఉదయం అఖండ దీపారాధన, కలశస్థాపన, గణపతి పూజ, పంచాచార్య పూజ, పుణ్యావచనం, ధ్వజారోహణం కార్యక్రమాలను నిర్వహించా రు. విమాన గోపురానికి పూజలు చే శారు. వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పాల్వాయి స్రవంతి, గడ్డం మురళీధర్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు.

రక్షణ కల్పించాలని సీపీఎం కార్యాలయం ఎదుట ధర్నా



సీపీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సుమన్ కుటుంబ సభ్యులు

భువనగిరి క్రైం : సీపీఎం నాయకుడు, న్యాయవాది కల్లూరి మల్లేశం నుంచి తన కుటుంబానికి రక్షణ కల్పించాలంటూ బుధవారం భువనగిరిలోని సీపీఎం కార్యాలయం ఎదుట బాధితుడు తన కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా చేశారు. బాధితుడు దొడ్డి మల్లేశ్ తెలిపిన వివరాలిలా.. ఐదేళ్ల క్రితం భువనగిరి మండలం అనంతారం వద్ద తన కుమారుడు మదిరె మల్లేశ్‌తో కలిసి కారులో హైదరాబాద్ నుంచి వరంగల్ వైపు వెళ్తుండగా అనంతారం స్టేజీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఈ కేసును సీపీఎం నాయకుడు నర్సింహ ద్వారా కల్లూరి మల్లేశంకు అప్పగించారు. ఐదేళ్లు గడుస్తున్నా ఘటనకు సంబంధించి డబ్బులు ఇప్పించడం లేదని బాధితుడు తెలిపారు. రెండేళ్ల క్రితం డబ్బులు వచ్చినా తమకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. డబ్బులు అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ విషయమై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు ఫిర్యాదు చేశామని, సీపీఎం జిల్లా కార్యదర్శి, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా బోళ్ల సుదర్శన్

వలిగొండ : బీజేపీ మండల అధ్యక్షుడిగా బోళ్ల సుదర్శన్ నియమితులయ్యారు బుధవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా కల్యాణ మహోత్సవం

రామన్నపేట : మండలంలోని వెల్లంకి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం వార్షికోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి దివ్యకల్యాణాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన

రామన్నపేట : మండలంలోని కొమ్మాయిగూడెంలో జరుగుతున్న ఉపాధిహామీ పథకం పనులను, నర్సరీని బుధవారం ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్ పరిశీలించారు. ఆయనవెంట ఏపీఓ పి.వెంకన్న, టీఏ హరిక్రిష్ణ, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, వరలక్ష్మి ఉన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో బుధవారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థి అక్షరాస్యత సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మ, బ్యాంక్ మేనేజర్ ఉప్పల రవిందర్ , మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సత్తిరెడ్డి, నకిరేకంటి స్వప్నరవీందర్, వనం పురుషోత్తం, సూపర్‌వైజర్ సాంబయ్య పాల్గొన్నారు.

కో కన్వీనర్‌గా మహేందర్

మోత్కూరు : కాంగ్రెస్ భువనగిరి పార్లమెంటు కో కన్వీనర్‌గా సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చేడె మహేందర్‌ను నియమిస్తూ బుధవారం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ సురభి ద్వివేది, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు ప్రభుత్వమే భరించాలి



ఆలేరులో తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

భువనగిరి : గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు ప్రభుత్వమే భరించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.ఎల్‌ఆర్‌ఎస్‌పై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం భువనగిరిలోని బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఫీజు లేకుండానే ఎల్‌ఆర్ఎస్ అమలు చేస్తామని ప్రతిపక్ష హోదాలో ఉండగా ప్రకటించిందని గుర్తు చేశారు. గతంలో హామీ నెరవేర్చకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో ఏఓకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జడల అమరేందర్, రైతు సమన్వయ సమితి మాజీ చైర్మన్ కొల్పుల అమరేందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ అంజనేయులు, బీఆర్ఎస్ పట్టణ, మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి సుధాకర్‌రెడ్డి, తుమ్మల వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ పంగరెక్క స్వామి, నాయకులు ఇట్టబోయిన గోపాల్, సూరేపల్లి రమేష్, బర్రె రమేష్, తాడూరి భిక్షపతి, సుభాష్, నర్సింహపడమటి మమత నరేందర్‌రెడ్డి, శ్రీశైలం, శ్రీధర్, శివకుమార్, అజయ్ పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలి

ఆలేరు రూరల్: ఎల్‌ఆర్‌ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత డిమాండ్ చేశారు. భూ క్రమబద్ధీకరణ పథకం (ఎల్‌ఆర్‌ఎస్)లో కాంగ్రెస్ ప్రభుత్వం చార్జీలు వసూలు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు ప్లాట్లు ఉచితంగా, ఎలాంటి చార్జీలు వసూలు చేయకుండా క్రమబద్ధీకరణ చేయాలన్నారు. కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుదగాని హరిశంకర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, జెడ్పీటీసీలు పల్లా వెంకట్‌రెడ్డి, తోటకూరి అనురాధ, చామకూర గోపాల్, రవీందర్ గౌడ్‌పుట్ట మల్లేష్, గ్యాదపాక నాగరాజు, మల్లేష్, గోపగాని బాలమణి, కర్రె వెంకటయ్య పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వీరయ్య

భువనగిరిటౌన్ : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వీరయ్య అన్నారు. బుధవారం సీపీఎం జిల్లా కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ విలువలు , రాష్ట్రాల హక్కులు నిర్వీర్యమయ్యాయన్నారు. గవర్నర్ ను ఎన్నికల ఏజెంట్లుగా వాడుకుని కేంద్ర ప్రభుత్వం అధికారం చెలాయిస్తుందని ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులు, మైనార్టీలపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి ఓటమి ద్వారానే గుణపాఠం చెప్పాలన్నారు. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ దేశంలో సెక్యులరిజాన్ని దెబ్బతీయాలని బీజేపీ కుట్ర చేస్తుందన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, అనురాధ, నర్సింహులు, మల్లేశం, బాలరాజు, నర్సింహ, వెంకటేష్, ఇక్బాల్ పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు

చౌటుప్పల్ : ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని ఏపీజీవీబీ చైర్మన్ కె.ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం పలు ప్రైవేటు యూనిట్లకు రుణాల పంపిణీ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏపీజీవీబీ 79లక్షల మంది ఖాతాధారులతో 56వేల కోట్ల వ్యాపారం నిర్వహిస్తుందని తెలిపారు. 50శాతం కేంద్ర ప్రభుత్వం, 35శాతం ఎస్‌బీఐ, 15శాతం రాష్ట్రం వాటాలు కలిగిన ప్రభుత్వ బ్యాంకు అని తెలిపారు. ఖాతాదారులకు అన్ని రకాల రుణాలు ఇస్తున్నామని తెలిపారు. 20లక్షల వరకు ఎలాంటి పూచికత్తు లేకుండా మహిళా సంఘాలకు రుణాలు అందిస్తున్నామన్నారు. సమావేశంలో భువనగిరి రీజినల్ మేనేజర్ పి.సమత, స్థానిక మేనేజర్ బి.రవికాంత్, వివిధ బ్రాంచిల మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీతోనే భువనగిరి అభివృద్ధి సాధ్యం



బూర నర్సయ్యగౌడ్‌కు ఆశీర్వచనం చేస్తున్న ఆచార్యులు

యాదగిరిగుట్ట : బీజేపీతోనే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. బుధవారం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని ఆయన దర్శించుకున్నారు. అనంతరం విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. భువనగిరి ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిన ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఐదేళ్ల కాలంలో భువనగిరి పార్లమెంట్ పరిధి అభివృద్ధి కుంటు పడిందన్నారు. గతంలో ఎంపీగా చేసిన సమయంలో భువనగిరి పార్లమెంట్‌ను రూ.9వేల కోట్లతో అభివృద్ధి చేశానన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు గెలిపించాలని కోరారు. మరో సారి కేంద్రంలో బీజేపీ జెండా ఎగురడం ఖాయమన్నారు. ఆయన వెంట బీజేపీ జిల్లా నాయకులు కాధూరి అచ్చయ్య, పడాల శ్రీనివాస్, రచ్చ శ్రీనివాస్, నరేందర్, గుంటిపల్లి సత్యం, శ్యాంసుందర్, ప్రవీణ్, రాజమణి, రంగ సత్యనారాయణ, అశోక్ పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి కేంద్రం పెద్దపీట



భువనగిరి : మోదీ ప్రసంగాన్ని వీక్షిస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : మహిళల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. బీజేపీ నిర్వహించిన నారీశక్తి వందన అభియాన్ కార్యక్రమంలో భాగంగా పశ్చిమబెంగాల్ నుంచి ప్రధాన మోదీ మహిళలనుద్దేశించి ప్రసంగించారు. ఆ ప్రసంగాన్ని బుధవారం స్థానిక ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎల్ఈడీ స్క్రీన్‌లో బీజేపీ నాయకులు వీక్షించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పడాల ప్రియ దర్శిని, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ పార్టీ అభ్యర్థిగా ప్రకటించనడాక్టర్ బూర నర్సయ్యగౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, దాసరి మల్లేశం, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా, శివకుమార్, సుర్వి లావణ్య, వైజయంతి, చంద్రశేఖర్, శ్యాంసుందర్‌రెడ్డి, నీలం రమేష్, ఉమాశంకర్‌రావు, కౌన్సిలర్ రత్నపురం బలరాం, ఉదయగిరి విజయకుమార్, బోర్ర రాకేష్, జనగాం కవితా నర్సింహ్మాచారి, ఊదరి సతీష్, ఉడుత భాస్కర్, శ్రీశైలం, సంతోష్ పాల్గొన్నారు.

బీజేపీ నారీశక్తి వందన్ అభియాన్

చౌటుప్పల్ : బీజేపీ నిర్వహించిన నారీశక్తి వందన అభియాన్ కార్యక్రమంలో భాగంగా పశ్చిమబెంగాల్ నుంచి ప్రధాన మోదీ మహిళలనుద్దేశించే ప్రసంగాన్ని బుధవారం చౌటుప్పల్ పట్టణంలో పార్టీ కార్యకర్తలు, మహిళలు ఎల్ఈడీ స్క్రీన్‌ల ద్వారా వీక్షించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనూరి వీరారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, పట్టణ అధ్యక్షుడు ఊడుగు వెంకటేశం, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ఉబ్బు భిక్షపతి, కైరకొండ అశోక్, చినుకని మల్లేష్, గోశిక నీరజ, పురుషోత్తం, నూనె మాధవి, సహదేవ్, ఊడుగు సంధ్య, చీకూరి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి

ఆలేరు రూరల్: బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. బీజేపీ నిర్వహించిన నారీశక్తి వందన అభియాన్ కార్యక్రమంలో భాగంగా పశ్చిమబెంగాల్ నుంచి ప్రధాన మోదీ మహిళలనుద్దేశించే ప్రసంగాన్ని బుధవారం పట్టణంలో పార్టీ కార్యకర్తలు, మహిళలు ఎల్ఈడీ స్క్రీన్‌ల ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధురి చంద్ర, పడాల శ్రీనివాస్, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కల్పన, కీర్తి, అనిత, అర్చన పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికే సంక్షేమ పథకాలు



భూదాన్‌పోచంపల్లి : ఎల్ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మామిళ్లగూడెం గ్రామానికి చెందిన పర్సమోని లావణ్యకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ. 1.50 లక్షల ఎల్ఓసీ చెక్కును బుధవారం హైదరాబాద్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూధన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు మోటె బాలు, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

వలిగొండ : మండలంలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన జువ్వగాని రాములుకు మంజూరైన ఎల్ఓసీని బుధవారం కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరిలో ఆయన క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేశారు .ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బత్తిని లింగయ్య, మాద శంకర్, జువ్వ గాని సుమన్, ధనుంజయ పలువురు నాయకలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

తుర్కపల్లి : మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఎంపీడీఓ ఝాన్సీలక్ష్మీబాయి అన్నారు. మండలంలోని వాసాలమర్రిలో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. స్వర్ణ భారతి, పిలుపు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు జనార్దన్, ఈడీ అమరేందర్, మ్యాక్స్ మేనేజర్ లక్ష్మి, కృష్ణ పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత

రామన్నపేట : మండల కేంద్రంలోని బాలికల ఉన్నతపాఠశాల, కొమ్మాయిగూడెం ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు బుధవారం గోదాసు బాలనర్సయ్య జ్ఞాపకార్థం అతడి సోదరుడు సుగ్రీవులు, కుమారుడు రాఘవేంద్రలు పరీక్ష సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గవ్వ జ్యోతి, కోట విజయవెంకన్న ఉపాధ్యాయలు బొక్క వెంకట్‌రెడ్డి, సప్పిడి సీనారెడ్డి, సరోజ తదితరులు పాల్గొన్నారు.

తూకంలో తేడాలొస్తే చర్యలు తప్పవు

భూదాన్‌పోచంపల్లి : తూకంలో తేడాలొస్తే చర్యలు తప్పవని జిల్లా తూనికల, కొలతల అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్‌బంక్‌లోని పంప్‌ను తనిఖీ చేసి స్టాంపింగ్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పనిసరిగా వ్యాపారస్తులు కాంటాలకు సీల్ వేయించుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్‌మిల్లర్లు ధాన్యం తూకంలో అవకతవకలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకొంటామన్నారు.

శ్రామిక మహిళా హక్కుల పోరాట దినోత్సవం

మోటకొండూర్: మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా హక్కుల పోరాటం దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ సీత, లక్ష్మి, కటిక మోజు లక్ష్మి, దడిగె ప్రమీల, కారె స్వప్న, బడికే పారిజాత, గుండెబోయిన నాగమణి, స్వప్న, ఉమా పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ

చౌటుప్పల్ : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య అన్నారు. మండల పరిధిలోని కుంట్లగూడెం గ్రామంలో రూ. 20లక్షలతో నిర్మించతలపెట్టిన ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణ పనులు, రూ. 40లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలను పూర్తిగా విస్మరించిందన్నారు. రాజకీయాలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చెన్నగోని అంజయ్య, ఎంపీటీసీ తడక పారిజాత మోహన్, ప్రత్యేకాధికారి పృథ్వీరాజ్, పీఆర్ఏఈ సందీప్‌రెడ్డి, పంచాయతీ సెక్రటరీ కిరణ్, మాజీ సింగిల్‌విండో చైర్మన్ వెలగ రాజశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మిర్యాల పారిజాతగోపాల్, ఇంద్రసేనారెడ్డి, దేవేందర్, వెలగ శ్రీధర్‌రెడ్డి, వల్లకాటి రామచంద్రం, వెంకటేశం పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లును అమలుచేయాలి



ఆరుట్ల సుశీలను సన్మానిస్తున్న జిల్లా మహిళా సమాఖ్య నాయకురాలు

భువనగిరిటౌన్ : రాష్ట్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును అమలుచేయాలని జిల్లా మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. పాత బస్టాండ్ నుంచి సీపీఐ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ పార్లమెంట్ సభ్యులు గీతా ముఖర్జీ ఆధ్వర్యంలో ఏర్పాటైన పార్లమెంటరీ కమిటీ నివేదిక బీజేపీ ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా సంఘ సేవకురాలు ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి కోడలు ఆరుట్ల సుశీల ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షులు గుర్రం రాజమణి, ఉపాధ్యక్షులు వడ్లకొండ భారతమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి ఆరే పుష్ప, జిల్లా నాయకురాలు మాటూరు జానమ్మ, మునుకుంట్ల నరసమ్మ, సరళ ఉడుతల రమాదేవి, రాచకొండ శోభ, రాగుల విజయలక్ష్మి, దిండిగళ్ల రుక్మిణి పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

బొమ్మలరామారం : ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి అన్నారు.మండలంలోని సోమాజీపల్లిలో గల ప్రాథమిక పాఠశాలలో పెరిక ఆదినారయణ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు అరుణ్ కుమార్ లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన కిచెన్ రూమ్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణ, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పెండెం నాగార్జున, ఉపాధ్యాయులు ప్రదీప్ కన్నా, పద్మ, మాజీ ఉప సర్పంచ్ చందర్ నాయక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

బొమ్మలరామారం : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, మండల పాఠశాల నోడల్ అధికారి రోజారాణి, సెక్టోరియల్ అధికారులు శ్రీహరి అయ్యంగార్, లింగారెడ్డి, ఉపేందర్ రావు, ప్రధానోపాధ్యాయులు వెంకట లక్ష్మి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

భువనగిరి రూరల్ : మండలంలోని వీరవెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంటర్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ అండ్ వెల్జాన్ సహకారంతో బుధవారం సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మెంబర్‌షిప్ జోన్ ఎంపాల బుచ్చిరెడ్డి, అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, ఎండీ ఆనీఫ్ మేమెన్ జిల్లాల కొండల్‌రెడ్డి, మల్లేశం , ప్రధానోపాధ్యాయులు కె.సతీష్ పాల్గొన్నారు.


భక్తిశ్రద్ధలతో అగ్నిగుండాల మహోత్సవం

బీబీనగర్: మండలంలోని పడమటిసోమారం గ్రామంలో శ్రీలింగబస్వేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు కొనసాగాయి. బుధవారం తెల్లవారుజామున స్వామివారి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం చక్రస్నానం పూజలు నిర్వహించారు. అంతకుముందు అగ్నిగుండాల మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమితి మండల కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గణేష్‌యాదవ్, ఆలయ ఈఓ నరేందర్‌రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ బస్వయ్య, మాజీ చైర్మన్ యర్రబోతు శ్రీనివాస్‌రావు, మోహన్‌రెడ్డి, బాలచందర్, కొండల్, గోపాల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హజ్ కమిటీ మెంబర్‌గా ఎండీ.షర్ఫొద్దీన్

గుండాల : రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్‌గా మండల కేంద్రానికి చెందిన ఎండీ .షర్ఫొద్దీన్‌ను బుధవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట ఇమ్మడి దశరథ గుప్తా, రాజరత్నం, సిరాజొద్దీన్, ఇర్ఫాన్, శ్రీనివాస్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

భువనగిరిటౌన్ : పట్టణంలోని శ్రీ పచ్చలకట్ట సోమేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. పట్టణంలోని శివాలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని మున్సిపాలిటీ అధికారులు ఆదేశించారు. అనంతరం ఏర్పాట్లపై భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి రివ్యూ మీటింగ్ నిర్వహించి శివాలయాల్లో శానిటరీ, నీటి సదుపాయం, లైటింగ్, తదితర వసతులు కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్, దేవరకొండ నరసింహచారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

మజీద్‌ల వద్ద ఏర్పాట్లు చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 12నుంచి రంజాన్ మాసం ప్రారంభమవుతున్న నేపథ్యంలో మజీద్‌ల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని కోరుతూ పలువురు ముస్లిం మైనార్టీలు బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని తన క్యాంపు కార్యాయలంలో కలిసి వినతిపత్రం అందజేశారు. మసీదుల వద్ద, ఈద్గాల వద్ద శానిటేషన్, క్లీనింగ్ వీధిలైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఎ మ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, మైనార్టీ నాయకులు ఎండి మజాహర్, షేక్ మీరా, ఎండీ సలావుద్దీన్, లాయిఖ్‌అహ్మద్, ఎజాజ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

అడ్డగూడూరు : ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శంకరయ్య అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రేమలత, సిబ్బంది, సూపర్‌డెంట్ దేవదర్‌రావు, పునూరి సంతీష్, శివప్రాసాద్ తదితరులు పాల్గొన్నారు.

రేణుకాఎల్లమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

భువనగిరి : పట్టణంలోని శ్రీ రేణుకాఎల్లమ్మ దేవాలయంలో బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఎంపీపీ నరాల నిర్మల, వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మి పాల్గొన్నారు.

విద్యుత్ జీరో బిల్లులు అందజేత

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలో విద్యుత్ వినియోగదారులకు జీరో విద్యుత్ బిల్లును విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు కలిసి బుధవారం గృహజ్యోతి లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మందడి లక్ష్మీనర్సింహ రెడ్డి, భిక్షపతి, పిట్టల వెంకటేశ్, వీరస్వామి, చిన్నం వెంకటేశ్, దంతూరి నర్సయ్య, వేముల నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

బస్సు సర్వీసు ప్రారంభం

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుంచి ఉప్పల్ వరకు ఏర్పాటు చేసిన బస్సు సర్వీసును బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్సుకు మత్స్యగిరి ఆలయ అర్చకులు పూజలు చేశారు.

బేటీ బచావో – బేటి పడావోపై అవగాహన

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో

సంక్షిప్త సమాచారం

జిల్లా మహిళ శిశు సంక్షేమం, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బుధవారం బేటీ బచావో - బేటీ పడావోపై బుధవారం అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శ్రీదేవి, నిర్మల భార్గవి తదితరులు పాల్గొన్నారు.

మంచి ఫలితాలు సాధించాలి

ఆత్మకూరు(ఎం): విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌లో నిర్వహించిన విద్యార్థులు మరియు పేరెంట్స్ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యారులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. సమావేశంలో వార్డెన్ రాజాలుబాయి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గంధం ఊరేగింపు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని రాచకొండలో గాలిబ్ షాహిద్ దర్గా ఉర్సు బుధవారం ప్రారంభమైంది. నాయకులు గుత్త ప్రేంచందర్‌రెడ్డి, ఉప్పల నాగరాజు గంధంను ఊరేగింపుగా తీసుకొచ్చి దర్గాలో సమర్పంచారు. కార్యక్రమాంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర పనులు చేపట్టాలి

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో చేపట్టాల్సిన అత్యవసర పనులను వెంటనే చేపట్టాలని ఆ వార్డు కౌన్సిలర్ జనగాం కవితనర్సింహాచారి బుధవారం మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కమిషనర్ రామాంజులరెడ్డికి వినతి పత్రం అందజేశారు.

స్వీపర్లకు దుస్తులు అందజేత

చౌటుప్పల్ : చౌటుప్పల్, చిట్యాల, నార్కట్‌పల్లి బస్‌స్టేషన్లలో పని చేస్తున్న స్వీపర్లకు పట్టణ కేంద్రంలోని శ్రీబాలాజీ షాపింగ్ మాల్ యజమాని కృష్ణ రాంచౌదరి బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్టీసీ కంట్రోలర్ బీ.ఆనంద్‌రావు , బి.రామచంద్రం, సిబ్బంది ఏ.శ్రీనివాస్, యాదయ్య, శ్రీను, సుగుణమ్మ, లక్ష్మమ్మ, పారిజాత, సంతోష పాల్గొన్నారు.

సీఎం, మంత్రిని కలిసిన నాయకులు

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ నూతన చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనరసింహారెడ్డి బుధవారం భువనగిరిలోని వివేరా హోటల్‌లో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వం విప్ బీర్ల ఐలయ్యను, హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే మందుల సామేల్, కౌన్సిలర్లతో కలిసి కలిశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, నాగార్జున్‌రెడ్డి, కౌన్సిలర్లు కూరెళ్ల కుమారస్వామి, శ్రీనివాస్, సోమిరెడ్డి, సత్యనారాయణ, రామచంద్రు గౌడ్, నాయకులు బీసు మల్లిఖార్జున్, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన ఎలిమినేటి స్వామి ఇటీవల మృతి చెందాడు. వాట్సాప్ గ్రూప్ ద్వారా సేకరించిన రూ. 51వేలను ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డిలు బుధవారం బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో ఎలిమినేటి మురళి, సత్యనారాయణ, ఎలందర్, ప్రశాంత్, సత్తయ్య, శంకర్ పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

గుండాల : మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఏడీఏ వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారులు లావణ్య, స్వప్న, అరుణ, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.